కృష్ణ విగ్రహావిష్కరణకు సీఎంకు ఆహ్వానం



సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానం పలుకుతున్న అభిమానులు

మహబూబ్‌నగర్, మే 13: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం పాత డీఈవో కార్యాలయం సమీపంలో ప్రతిష్ఠించనున్న తెలుగు సినీరంగంలో సూపర్‌స్టార్, నట శేఖర్ కృష్ణ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని కృష్ణ, మహేశ్ బాబు అభిమాన సంఘం నాయకులు సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. దీంతో సీఎం సానుకూలంగా స్పందించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో కృష్ణ , మహేశ్‌బాబు అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్ బాబు, కార్యవర్గ సభ్యులు మధు, పవన్, నర్సిం హారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మద్దిగట్లలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, మే 13: మండలంలోని మద్దిగట్లలో బీఆర్ఎస్ కార్యకర్త శేఖర్ గౌడ్ సోమవారం రాత్రి మృతిచెందాడు. మంగళవారం విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మద్దిగట్లకు చేరుకొని మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు. ఆల వెంట సింగిల్ విండో చైర్మన్ కదిరె అశోక్‌రెడ్డి, మండలాధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, నర్సింహా గౌడ్, నాయకులు నర్సింహారెడ్డి, చెన్నయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల్లేకుండా చర్యలు

● దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

జానంపేటలో విద్యుత్ నియంత్రికలను అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

మూసాపేట, మే 13: దేవరకద్ర నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలే కుండా చూస్తానని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని జానంపేట విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో లబ్ధిదారులకు విద్యుత్ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ట్రాన్స్‌ఫార్మర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. మూసాపేట మండల కేంద్రంతో పాటు పోల్కంపల్లి, అడ్డాకుల రాచాల, గడిబండ, ముత్యాలంపల్లి, భూత్పూర్ అమిస్తాపూర్, తాటికొండ, మద్దిగట్లలో మొత్తం 8 సబ్‌స్టేషన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. వాటి పనులు త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. మూసాపేట మండల కేంద్రంలో త్వరలోనే డిప్యూటీ సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేస్తామని చెప్పారు. 57మంది రైతులకు విద్యుత్ నియంత్రికలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇంకా 66మంది రైతులకు విద్యుత్ నియంత్రికలు ఇవ్వాల్సి ఉందని, వాటిని కూడా త్వరలోనే అందజేస్తామని చెప్పారు. రైతులు విద్యుత్ సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషిచేస్తానని చెప్పారు. గ్రామాల్లో ఉండే ఐరన్ స్తంభాలను తొలగిస్తున్నట్లు తెలిపారు. ఇండ్లపై ఉండే విద్యుత్ వైర్లను కూడా తొలగించేందుకు కృషిచేస్తానని చెప్పారు. మాజీ మంత్రి ఈటల సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వాఖ్యలు చేయడం తగదని, బీఆర్ఎస్‌లో ఎదిగి ఆ పార్టీకి ద్రోహం చేసి తన ఆస్తులను కాపాడుకోవడానికే బీజేపీలో చేరారని విమర్శించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ చంద్ర మోహన్, ఆయా శాఖల అధికారులు, శెట్టి చంద్రశేఖర్, నాగిరెడ్డి, శ్రీహరి, కొండా జగదీశ్వర్, విజయమోహన్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, నవీన్ గౌడ్, తిరుపతయ్యాదవ్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పంటల ఎంపికపై అప్రమత్తంగా ఉండాలి

● డీఏవో వెంకటేశ్

భూత్పూర్, మే 13: రైతులు పంటలను ఎంపిక చేసేముందు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం పంటలను ఎంపిక చేసుకునే సీజన్.. ఈ సమయంలో రైతులు పొలాలను భూసార పరీక్షలు చేసుకొని పంటలను సాగుచేయాలని సూచించారు. భూసార పరీక్షలు చేయడంతో పొలాల్లో ఏ పంటను సాగు చేయాలనే విషయం తెలుస్తుందని తెలిపారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. విత్తనాలు, ఎరువులను కొనేటప్పుడు దుకాణాదారు నుంచి రశీదును తీసుకోవాలని, దాన్ని పంటకాలం పూర్తియ్యే వరకు భద్రపర్చుకోవాలని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయాధికారులను విధిగా సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఏవో మురళీధర్, ఏఈవోలు ప్రసాద్‌బాబు, శ్రీనివాసులు, మానస, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు

బాలానగర్(రా జాపూల్), మే 13: మద్యం తాగి వాహనాలు నడిపిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై శివానందం హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం రాజా పూల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మల్లెపల్లి, ఈద్గానిపల్లి రహదారిపై డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపించినా, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకున్నా డ్రైవింగ్ లైసెన్సులు రద్దుచేస్తామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, Swamy S/o Pullaiah, (Old Name) H No. 1-7-69/3, Monappa Gutta, Mahabub Nagar, Telangana - 509001. I want to change my name to **C. SWAMY** and my father's name to **C. PULLAIAH.** (New Name) for my all documents and future purposes.
NT-MBNR

CHANGE OF NAME

★ I, **THALAKANTI VISHNU VARDHAN REDDY** S/o **THALAKANTI BAL REDDY,** R/o H.No:1-69, Munnanur Village, Gopalpet Mandal, Wanaparthy Dist. Telangana, hereby state that I have changed my name from **THALAKANTI VISHNU VARDAN REDDY** to **THALAKANTI VISHNU VARDHAN REDDY.**
NT-MBNR

CHANGE OF NAME

★ **I, Mahamood Khan** S/o Hussain Khan R/o. H.No. 2-80, Nidugurthi (V), Utkoor (M), Narayanpet (D). My old name is Mahmood Khan, I have changed my name as **Mahamood Khan.**
NT-343028

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రతి దరఖాస్తుకు పరిష్కారమార్గం

● కలెక్టర్ విజయేందిర బోయి

కనకాపూర్‌తండాలో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

మూసాపేట, మే 13: తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తుకు పరిష్కారమార్గం చూపాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. మండలంలోని కనకాపూర్, సంకలమద్దిలో ప్రజాపాలన రెవన్యూ సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కనకాపూర్‌లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించారు. హెల్ప్‌డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కేంద్రం తదితర వాటిని పరిశీలించి సదస్సుకు వచ్చిన రైతులతో మాట్లాడారు. రైతులు చెప్పిన సమస్యలను సామరస్యంగా విన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో చేసే ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి గడువులోగా భూ భారతి చట్టం ప్రకారం సమస్యలను పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా జిల్లాలో మూసాపేట మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయగా.. నేటితో అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ముగిసినట్లు తెలిపారు. మొత్తం 13 గ్రామాల్లో కలిపి 562 మంది రైతులు భూ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా తాసీల్దార్ మాట్లాడుతూ.. ఈనెల 5వ తేదీనుంచి 13వ తేదీ వరకు మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఇంకా ఎవరైనా రైతులు దరఖాస్తు చేసుకోకుంటే బుధవారం తాసీల్దార్ కార్యాలయంలో నిర్వహించ మండల స్థాయి రెవెన్యూ సదస్సుకు హాజరు కావాలని తెలిపారు. అవకాశాన్ని రైతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

● నారాయణపేట ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట, మే 13: నకిలీ విత్తనాలు అమ్మితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, గుర్తింపు పొందిన విత్తన దుకాణాలు, వ్యాపారుల నుంచి మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు సరఫరా కాకుండా చూడాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని, పీడీ యాక్టు తప్పదన్నారు. నకిలీ విత్తనాలు భారీన పడకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నకిలీ విత్తనాల విక్రయాల గురించి తెలిస్తే డయల్ 100కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు.

ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

● అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

హన్వాడ, మే 13: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ సూచించారు. హన్వాడ మండలం ఇబ్రహీం బాద్‌లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను మంగళవారం ఆయన పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణానికి సకాలంలో డబ్బులు అందజేస్తామని, ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ కిష్టానాయక్, నాయకులు శ్రీనివాస్, వాసు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

ధన్వాడ, మే 13: ధాన్యం విక్రయించిన రైతుల పేర్ల నమోదు ఆన్ లైన్ ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సూచించారు. మంగళవారం మండలంలోని కొండపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం రైతుల పేర్ల నమోదు ఏలా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం విక్రయించిన రైతుల పేర్లు ఆన్‌లైన్‌లో రైతుల పేర్ల నమోదు వేగవంతం చేయాలని, రైతుల వద్ద డబ్బులు తీసుకుంటే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రైతులకు సకాలంలో డబ్బులు జమా అయ్యేవిధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ సింధుజా, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి సైదులు, ఐకేపీ ఏపీఎం హన్మంతు, ఫీల్డ్ అసిస్టెంట్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

మహబూబ్‌నగర్, మే 13: జిల్లా కేంద్రంలో బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని లారీ ఢీకొట్టిన ప్రమాదంలో అక్కడికక్కడే దుర్మరణం చెందగా.. మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం చోటుచేసుకున్నది. వన్‌టౌన్ సీఐ అప్పయ్య కథనం ప్రకారం.. పట్టణంలోని సన్‌సిటీ కాలనీకి చెందిన మహమ్మద్ అబ్దుల్ రఫీక్ (52), మరో వ్యక్తి బైక్‌పై వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో వెళ్తుండగా.. అదే ప్రాంతం నుంచి రాయిచూర్ వెళ్తున్న 10 టైర్ల లారీ అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో మహమ్మద్ అబ్దుల్ రఫీక్ లారీ టైర్ల కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్‌పై ఉన్న మరో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. గమనించిన పోలీసులు వచ్చి గాయాలైన వ్యక్తిని దవాఖానకు తరలించారు. రఫీక్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనరల్ దవాఖాన మార్చురీకి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

హత్య కేసులో వ్యక్తికి రిమాండ్

నవాబ్‌పేట, మే 13: మండల కేంద్రానికి చెందిన ఎరుకలి బుచ్చయ్య దారుణంగా హత్య చేసిన కేసులో అతడి కుమారుడు ఎరుకలి యాదయ్యను మంగళవారం అరెస్టు చేసి, జిల్లా జైలుకు తరలించినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. ఎరుకలి బుచ్చయ్య అతడి కోడలు శివ తీను తరచూ వేధిస్తుండడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన కుమారుడు యాదయ్య సోమవారం గొడ్డలితో నరికి హత్య చేసినట్లు వివరించారు. మంగళవారం రూరల్ సీఐ గాంధీనాయక్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ధన్వాడ వాసికి కళాకిరిటీ అవార్డు

ధన్వాడ, మే 13: మండలానికి చెందిన బాలకృష్ణ గౌడ్‌కు అంతర్జాతీయ సాహిత్య సంస్కృతి సేవా సంస్థవారు కళాకిరిటీ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఈ నెల 10, 11న ఉత్తరాంధ్రలో నిర్వహించిన ప్రపంచ రంగస్థల సంబురాలు, సాహితీ సదస్సుల్లో పరుశురామ ఏకపాత్ర భినయం చేయడంతో అవార్డును వారు అందజేసినట్లు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ అర్బన్, మే 13: జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వృత్తి నైపుణ్య శిక్షణను నిరుద్యోగులు నేటినుంచి దరఖాస్తులు చేసుకోవాలని డీవైఎస్‌వో శ్రీనివాస్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. వచ్చేనెల 1నుంచి ప్రారంభంకానున్న మూడు నెలల స్వయం ఉపాధి కోర్సుకు ఆసక్తిగల విద్యార్థులు విద్యార్హతతోపాటు ఆధార్, ఫొటోతో ఓల్డ్ డీఈవో ఆఫీస్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 92900204363ను సంప్రదించాలని కోరారు.

రాష్ట్ర స్థాయి నెట్‌బాల్‌కు ఎంపిక

ధన్వాడ, మే 13: ఈ నెల 15 నుంచి 18 వరకు జనగామ జిల్లాలో నిర్వహించే అండర్ 16 రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ 8వ నెట్ బాల్ పోటీలకు మండలంలోని కొండపూర్ గిరిజన గురుకుల పాఠశాలలో శిక్షణ పొందుతున్న 13మంది విద్యార్థులు ఎంపికైనట్లు డాక్టర్ రామోహ్మన్ గౌడ్ తెలిపారు. ఉమ్మడి జిల్లా జట్టుకు విద్యార్థులు ఎంపిక కావడంపై ప్రిన్సిపాల్ రాజరాం, వైస్ ప్రిన్సిపాల్ శాంబయ్య, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

పనులు గడువులోగా పూర్తిచేయాలి

● కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, మే 13: పట్టణ శివారులో రూ. 56కోట్లతో నిర్మిస్తున్న కలెక్టరేట్ సమీకృత భవన నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టరేట్ భవన నిర్మాణ పనులలో వేగం పెంచాలన్నారు. ఏఏ పనులు ఏఏ దశల్లో కొనసాగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఆరునెలలోపు పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఆండ్‌బీ ఎస్ఈ రాజేందర్, డీఈ రాములు, ఏఈలు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పనుల వివరాలను తెలుసుకుంటున్న కలెక్టర్

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

మద్దూరు, మే 13: కొండగల్ నియోజకవర్గ పరిధిలోని మండలాల్లోని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ఈ నెల 15న రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి రామకృష్ణరావు కొడంగల్ నియోజకవర్గంలో పర్యటిస్తారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పైలెట్ ప్రాజెక్ట్‌గా మంజూరైన హన్మన్‌నాయక్ తండాలో ఇండ్ల నిర్మాణం పనుల్లో వేగం పెంచాలన్నారు. అనంతరం ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే భూ భారతి పైలెట్ ప్రాజెక్టు మద్దూరు మండలంలో రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా పాలిసెట్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మే 13: ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల్లో పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి తెలంగాణ సాంకేతిక విద్యా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన టీజీ పాలిసెట్-2025 ప్రవేశ పరీక్ష మంగళవారం జిల్లావ్యాప్తంగా సజావుగా సాగింది. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1:30గంటల వరకు జిల్లాలోని 5 కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించారు. జిల్లా కోఆర్డినేటర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ మోహన్ బాబు పరీక్షలను పర్యవేక్షించారు. మొత్తం 5 కేంద్రాల్లో 3,381 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా.. 3,190 హాజరయ్యారు. 191మంది గైర్హాజరయ్యారు. హాజరు 94.35శాతం నమోదైంది. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు.

నారాయణపేట జిల్లాలో..

నారాయణపేట రూరల్, మే13: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో మూడు సంవత్సరాల ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుతో పాటు, వ్యవసాయ డిప్లొమా వెటర్నరీ ప్రవేశాల కోసం మంగళవారం జరిగిన పాలిసెట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలోని సీఎంఆర్ డిగ్రీ కళాశాలలో 511మందికి గాను 486మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 240మందికి గాను 224మంది విద్యార్థులు హాజరయ్యారు. బ్రిలియంట్ స్కూల్‌లో 240మందికి గాను 223మంది హాజరయ్యారు. కోస్గిలో పాలిటెక్నిక్ కళాశాలలో 240మంది గాను 228మంది హాజరయ్యారు. మొత్తం 1382మందిగాను 1303మంది విద్యార్థులు హాజరైనట్లు కో-ఆర్డినేటర్ తెలిపారు.

పేటలో హాల్‌టికెట్లను పరిశీలిస్తున్న కో-ఆర్డినేటర్ శ్రీనివాస్

అప్పుల బాధను తట్టుకోలేక కార్మికుడి ఆత్మహత్య

జడ్చర్ల టౌన్, మే 13: పట్టణంలోని వెంకటేశ్వరకాలనీలో నివాసముంటున్న మున్సిపల్ కార్మికుడు చెన్నకేశవులు(38) అప్పుల బాధను తట్టుకోలేక ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. జడ్చర్ల పోలీసుల కథనం ప్రకారం.. జడ్చర్ల మున్సిపాలిటీలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్న చెన్నకేశవులు శ్రీరామ ప్రైవేటు ఫైనాన్స్‌లో రూ.4లక్షలు అప్పు చేశాడు. నెలసరి వాయిదా చెల్లిస్తుండగా ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితి బాగులేక ఫైనాన్స్ నెలవారి కిస్తులు చెల్లించలేదు. ప్రైవేటు ఫైనాన్స్ ప్రతినిధులు నెలవారీ కిస్తులు చెల్లించాలని ఫోన్లు చేస్తుండడంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొన్నాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు గుర్తించేలోగా మృతిచెందాడు. అప్పు కట్టలేక తన భర్త ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొంటూ మృతుడి భార్య మాధవి మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై మల్లేశ్ తెలిపారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న చైర్‌పర్సన్ పుష్పలత

రూ.30వేల ఆర్థికసాయం

మున్సిపల్ కార్మికుడు చెన్నకేశవులు మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ శశికిరణ్ మృతుడి కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. మున్సిపాలిటీ తరఫున మృతుడి కుటుంబానికి రూ.30వేలు ఆర్థిక సాయం అందజేశారు.

ఇసుక అక్రమ రవాణాపై కదిలిన అధికార యంత్రాంగం

మాగనూరు, మే 13: మండలంలోని కృష్ణా, భీమా నదుల నుంచి కొందరు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. గ్రామస్తులు కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు ఫిర్యాదు చేయడంతో మంగళవారం కలెక్టర్ ఆదేశాలు మేరకు రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికారులు కృష్ణానదిలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక రిచ్‌లను పరిశీలించారు. ఈ విషయంపై తాసీల్దార్ వెంకటేశ్వర్‌కు వివరణ కోరగా.. మండలంలోని అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటినుంచి మండలంలో అక్రమ రవాణా కొనసాగకుండా చర్యలు చేపడతామని తెలిపారు.

ఇసుక మాఫియాను నియంత్రించాలి

మక్తల్, మే 13: నియోజకవర్గంలో అధికార పార్టీకి చెందిన నాయకులు అక్రమ ఇసుక రవాణాను నిలిపివేయకపోతే జ్యోతిరావు పూలే బీసీ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టడానికి వెనకాడబోమని సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు.. కృష్ణా మండలం టైరోడు మీదుగా కృష్ణానదిలో నుంచి రాత్రిళ్లు అధికార పార్టీకి చెందిన నాయకులు అక్రమ మార్గాల ద్వారా ఇసుకను తరలిస్తుంటే ఏ ఒక్క అధికారి పట్టించుకోకుండా చోద్యం చూడడం ఏమిటని ప్రశ్నించారు. రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపించారు. అధికారులు స్పందించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు, టిప్పర్ల యజమానులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

తాళం వేసిన ఇంటికి కన్నం

● మూడు తులాల బంగారం, 20తులాల వెండి ఆభరణాలు చోరీ

● వరుస చోరీలతో స్థానికుల భయాందోళన

జడ్చర్ల టౌన్, మే 13: పట్టణంలోని పలు ప్రాంతాల్లో కొన్ని రోజులుగా వరుస చోరీలతో పట్టణవాసులు భయాందోళనకు గురవుతున్నారు. తాజాగా పట్టణంలోని సాయినగర్‌కాలనీలో తాళం వేసిన ఇంట్లో చోరీ చోటుచేసుకున్న ఘటన మంగళవారం వెలుగు చూసింది. బాధితుడు, పోలీసుల కథనం ప్రకారం.. పట్టణంలోని సాయినగర్‌కాలనీలో రామకృష్ణారెడ్డి అనే ప్రైవేట్ ఉద్యోగి కొంత కాలంలో అద్దె ఇంట్లో నివాసముంటున్నాడు. ఈనెల 10వ తేదీన రామకృష్ణారెడ్డి తన ఇంటికి తాళం వేసి స్వగ్రామ మైసఏపీలోని కృష్ణా జిల్లా రాఘవాపురం గ్రామానికి కుటుంబసభ్యులతో కలసి వెళ్లాడు. తిరిగి మంగళవారం ఉదయం ఇంటికొచ్చి చూడగా.. ఇంటికి వేసిన తాళం విరగబడి బీరువా తలుపులు విరిగి సామగ్రి చిందరవందరగా పడి ఉండటాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరా ఆధారంగా ముగ్గురు వ్యక్తులు దొంగతనానికి వచ్చినట్లుగా తెలుస్తున్నది. బీరువాలో దాచుకున్న 3తులాల బంగారం, 20 తులాల వెండి అభరణాల తోపాటు రూ.10వేల నగదును చోరులు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కమలాకర్ తెలిపారు. కొన్ని రోజులుగా పట్టణంలోని పలు చోట్ల తాళం వేసిన ఇండ్లనే టార్గెట్‌గా చేసుకొని చోరీలకు పాల్పడుతున్నట్లు తెలుస్తున్నది. వరుస చోరీలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మరోవైపు పోలీసుల గస్తీ నామమాత్రంగా ఉందంటూ పట్టణవాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసు శాఖాధికారులు స్పందించి పట్టణంలో పోలీసు గస్తీని పకడ్బందీగా చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

సీసీ పుటేజీలో చోరీకి వచ్చిన వ్యక్తి

సీబీఎస్ఈలో స్వామి నారాయణ్ గురుకుల్ విద్యార్థుల సత్తా

ఇషాంక్ భరత్వాల్ పి.సాయిచేతన్

జడ్చర్లటౌన్, మే 13: పదో తరగతి సీబీఎస్ఈ ఫలితాల్లో జడ్చర్లలోని స్వామి నారాయణ్ గురుకుల్ విద్యార్థులు సత్తా చాటి జిల్లా టాపర్లుగా నిలిచారు. శ్రీస్వామి నారాయణ్ గురుకుల్ విద్యార్థి ఇషాంక్ భరత్వాల్ 98.8 శాతం సాధించి జిల్లాలో ప్రథమ స